రేపు త్రిపురారంలో బీఆర్ఎస్ రోడ్ షో

- హాజరుకానున్న మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి
- ట్రైకార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రామచందర్‌నాయక్



విలేకరులతో మాట్లాడుతున్న ట్రైకార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రామచందర్‌నాయక్

త్రిపురారం, మే 8: ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి ఈనెల 10న ఉదయం మండల కేంద్రంలో రోడ్ షోను నిర్వహించే విజయవంతం చేయాలని ట్రైకార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రామచందర్‌నాయక్ అన్నారు. మండలంలోని పెద్దదేవులపల్లి, బాబుసాయిపేట, కంపసాగర్, దుగ్గెపల్లి, జి.అన్నారం, కొణతాలపల్లి, కంపాలపల్లి, సత్యనారాయణపురం, నీలాయిగూడెం, అంజనపల్లి, రాగడప తదితర గ్రామాల్లో బుధవారం బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశాల్లో ఆయన మాట్లాడారు. కల్లాల వద్ద కాంటాలు వేస్తే బోనస్ ఇస్తామన్న రేవంత్‌రెడ్డి ధాన్యం తడిసిపోతున్నా పట్టించుకోవడం లేదన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి కృష్ణారెడ్డిని గెలిపించాలని కోరారు. శుక్రవారం నిర్వహించే రోడ్ షోకు మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ హాజరవుతారని, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని అన్నారు. బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు, మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమాల్లో నిడమనూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కామర్ల జాన య్య, మండల ప్రధాన కార్యదర్శి వెంకటాచారి, గుండెబోయిన కోటేశ్‌యాదవ్, మడుపు వెంకటేశ్వర్లు, వెంకట్‌రెడ్డి, రాయనబోయిన వెంకటేశ్వర్లు, శ్యాంసుందర్‌రెడ్డి, కొనకంచి సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, రాజారాంసింగ్, జొన్నలగడ్డ వెంకట్‌రెడ్డి, సిరసవాడ పెదవెంకటయ్య, శ్రీను, చందునాయక్ పాల్గొన్నారు.

ఎన్నికల విధులను పారదర్శకంగా నిర్వహించాలి : ఆర్డీఓ శ్రీనివాస్‌రావు

శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్డీఓ శ్రీనివాస్‌రావు

మిర్యాలగూడ, మే 8: ఎన్నికల విధులను అధికారులు, సిబ్బంది పారదర్శకంగా నిర్వహించాలని ఆర్డీఓ, ఆర్ఓ శ్రీనివాస్‌రావు సూచించారు. మిర్యాలగూడ కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పీఓ, ఏపీఓలకు మూడో విడుత శిక్షణ కార్యక్రమంలో బుధవారంఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల విధుల పట్ల ఎవరూ కూడా నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ హరిబాబు, ఎంఈఓ బాలాజీనాయక్, శ్రీనివాస్‌శర్మ, జవహర్‌లాల్, సురేశ్ పాల్గొన్నారు.

ఎస్‌డీ వాహనం కొనుగోలుపై బంగారం ఉచితం

నీలగిరి, మే 8. ఎస్‌డీ, జావా ద్విచక్ర వాహనాలను కొనుగోలు చేసిన వారికి గ్రామ్ బంగారు కాయిన్ ఉచితంగా ఇవ్వనున్నట్లు డీఎంఎల్‌ఆర్ ఎంటర్‌ప్రైజెస్ మేనేజింగ్ డైరెక్టర్ మల్లికార్జున్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్‌డీ, జావా కంపెనీలకు సంబంధించిన అన్ని రకాల వాహనాలను వినియోగదారులకు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అబద్ధాల కాంగ్రెస్‌ను తరిమికొట్టండి

- కేసీఆర్ నేతృత్వంలోనే ప్రజాసంక్షేమం
- తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే కిశోర్‌కుమార్
- బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌కు మద్దతుగా ప్రచారం

శాలిగౌరారం: ఇటుకులపహాడ్‌లో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

శాలిగౌరారం, మే 8 : అసెంబ్లీ ఎన్నికల్లో మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్..మళ్లీ దొంగ హామీలతో ఓట్ల కోసం వస్తున్న ఆపార్టీని తరిమికొట్టాలని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌కు మద్దతుగా మండలంలోని ఇటుకులపహాడ్ గ్రామంలో పార్టీ నాయకులతో కలిసి బుధవారం ఎన్నికల ప్రచారం చేశారు. అనంతరం ప్రధాన కూడలివద్ద ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో అనేక సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటిలో సంతోషం వెల్లివిరిసిందన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. అబద్దాలతో గద్దెనెక్కిన ఆపార్టీని నమ్మి మరోసారి మోసపోవద్దని, ఈఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కలిసి మెలిసి పని చేసి ఆయన గెలుపునకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఐతగోని వెంకన్న గౌడ్, చాడ హతీశ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ తాళ్లూరి మురళి, కట్టా వెంకట్‌రెడ్డి, గుండా శ్రీనివాస్, సర్వయ్య, సైదులు, శ్రీరాములు, రామ్మోహన్‌రాజ్, చంద్రమౌళిగౌడ్, రమేశ్, రాములు, రాజు, శంకర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ను చిత్తుగా ఓడించాలి : పాల్వాయి ప్రవంతి

చండూరు : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను చిత్తు చిత్తుగా ఓడించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి అన్నారు. బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేశ్ గెలుపునకు మండలంలోని తాస్కాని గూడెం, ఇడికూడ గ్రామాల్లో బుధవారం ఆమె ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలోబీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాటల వెంకన్న, ఉపాధ్యక్షుడు కురిపాటి సుదర్శన్, మండల అధికార ప్రతినిధి బొడ్డు సతీశ్, బీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు గుర్రం వెంకట్‌రెడ్డి, గోన హరినాథరావు, ఇడికూడ మాజీ సర్పంచ్ నల్ల లింగ య్య, జెట్టి వెంకన్న, ఇడెం కైలాసం పాల్గొన్నారు.

నార్కట్‌పల్లిలో..

నార్కట్‌పల్లి : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్ గెలుపు కోసం ఎంపీటీసీ చిరుమర్తి యాదయ్య, మాజీ సర్పంచ్ యానాల మాధవీఅశోక్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని బ్రాహ్మణవెల్లంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేశారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చిట్యాల: భువనగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు బుధవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 10,11వ వార్డుల్లో, గుండ్రాంపల్లి, పేరెపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వం జరిగిన అభివృద్ధి సంక్షేమాన్ని వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెండె సైదులు, మాజీ మార్కెట్ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, దగ్గుల సైదులు, ఆవుల అంజి, బొలుగూరి సైదులు, ఆగు అశోక్, ఆవుల ఆనంద్, జిట్ట కృష్ణ, జోగు శ్రీకాంత్, కూనూరు శంకర్ పేరేపల్లి, గుండ్రాంపల్లిలలో ఎంపీపీ కొలను సునీత, నాయకులు కొలను సతీశ్, కొలను వెంకటేశ్, కోయగూర నర్సింహ, ఎర్ర మురళి, బత్తుల నర్సింహ , నర్సింహ పాల్గొన్నారు.

కట్టంగూర్‌లో..

కట్టంగూర్: భువనగిరి పార్లమెంట్ టీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్‌కు మద్దతుగా మండలంలోని ముత్యాలమ్మగూడెం గ్రామంలో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం చేశారు.ఉపాధి కూలీల వద్దకు వెళ్లి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకలు, కార్యకర్తలు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో గులాబీ శ్రేణుల ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని బీఆర్ఎస్ వారు తెలిపారు.

కేతేపల్లి: మండలంలోని బండపాలెం గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు బుధవారం ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జయమ్మ పాల్గొన్నారు.

మర్రిగూడలో..

మర్రిగూడ : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని ప్రజలను కోరుతూ మండలకేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బచ్చు రామకృష్ణ, మాజీ సర్పంచ్ నల్ల యాదయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు రాపోలు యాదగిరి,ఆర్గనైజింగ్ సెక్రెటరీ కొల్కులపల్లి యాదయ్య పాల్గొన్నారు.

చిట్యాల: గుండ్రాంపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కట్టంగూర్: ముత్యాలమ్మగూడెంలో ఉపాధి కూలీలను ఓటు అడుగుతున్న జడ్పీటీసీ బలరాములు, టీఆర్ఎస్ నాయకులు

క్యామ మల్లేశ్‌కు కురుమ యువ చైతన్య సమితి మద్దతు

మాట్లాడుతున్న యువచైతన్య సమితి నాయకులు

మునుగోడు : భువనగిరి పార్లమెంటరి బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్‌కు కురుమ యువ చైతన్య సమితి పూర్తి మద్దతు తెలిపింది. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం నాయకులు విలేకరులతో మాట్లాడారు. పార్లమెంటరీ పరిధిలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ వర్గాల ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో సంఘం నాయకు కె.వెంకటేశం, ఆర్.బలయ్య, మందుల సత్యం, డి.భిక్షం, బండారు శ్రీనివాస్, మహేశ్, స్వామి, నర్సింహ పాల్గొన్నారు.

నాంపల్లి : నేరళ్లపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

నార్కట్‌పల్లి : బ్రాహ్మణవెల్లెంలలో వృద్ధుడి ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



మునుగోడు : ఎల్లలగూడెంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

మర్రిగూడలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బచ్చు రామకృష్ణ,నాయకులు

అకాల వర్షం.. అపార నష్టం

పెద్దవూర, మే 8 :మండలంలోని మంగళవారం సాయంత్రం వీచిన గాలి దూమరానికి , ఆకాల వర్షానికి వివిధ గ్రామాల్లో మండలంలోని పోతునూర్, పోలేపల్లి గ్రామాల్లో మామిడి కాయలు నేలరాలాయి. బట్టుగూడెం, పెద్దగూడెం, తెప్పలమడుగు గ్రామాల్లో పొలాల్లో వడ్లు రాలాయి.

మర్రిగూడ : తానేదార్‌పల్లిలో నేలకొరిగిన నిమ్మ చెట్లు

గాలి వానతో రోడ్లు అస్తవ్యస్తం

త్రిపురారం : మండల వ్యాప్తంగా మంగళవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు ఈదురు గాలులు, కురిసిన వర్షానికి రోడ్లు అస్తవ్యస్తంగా మారడంతో చెట్లు, కరెంట్ స్తంభాలు విరిగాయి. పలు ప్రాంతాల్లో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడడంతో అధికారులు బుధవారం అన్ని గ్రామాలకు పునరుద్ధరించారు. మండల కేంద్రం నుంచి కుక్కడం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై కృషి విజ్ఞాన కేంద్రం వద్ద ఎల్లమ్మ గుడి వద్ద పెద్ద చెట్టు విరిగి పడడంతో ప్రయాణికులకు ఇబ్బందులు పడ్డారు.

గాలివానతో పండ్ల తోటలకు నష్టం

మర్రిగూడ : మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం రాత్రి కురిసిన గాలివాన పండ్లతోటలకు నష్టం వాటిల్లింది. ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది రెవెన్యూ,హార్టికల్చర్, ట్రాన్స్‌కో అధికారులు గ్రామాల్లో పర్యటించి జరిగిన నష్టాన్ని పరిశీలించారు. నష్టపోయిన రైతులు, గృహ యజమానులకు పరిహారం కోసం నివేదికను ఉన్నతాధికారులకు పంపునున్నట్లు తాసీల్దార్ శ్రీనివాస్, హార్టికల్చర్ అధికారి శ్వేత తెలిపారు.

కంచర్ల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి
సతీమణి రమాదేవి
బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం



దామరచర్ల : కొండ్రపోల్‌లో ప్రచారం నిర్వహిస్తున్న నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సతీమణి రమాదేవి, బీఆర్ఎస్ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ

దామరచర్ల, మే 8: త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సతీమణి రమాదేవి కోరారు. మండలంలోని కొండ్రపోల్‌లో బుధవారం ఆమె ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామ బొడ్రాయి, ఆలయాల్లో పూజలు నిర్వహించిన అనంతరం ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ అభ్యర్థి కృష్ణారెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజకీయాల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు ఒంటరి మహిళలు, వృద్ధులు, దివ్యాంగులకు పింఛన్లు అందించి ఆదుకున్నాడన్నారు. బీఆర్ఎస్ పార్టీ పెట్టిన పథకాలన్నీ నేటి ప్రభుత్వం తుంగలో తొక్కుతుందని ఆరోపించారు. కార్యక్రమంలో ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ, మాజీ ఏఎంసీ చైర్మన్ బైరం సంపత్, ఎండీ షోయబ్, జొన్నలగడ్డ రంగారెడ్డి, వీరానాయక్, కొర్రపిడత సైదులు, సాయన్న, సుబ్బారావు, మల్లారెడ్డి, వెంకన్న, సంతోష్, గంగరాజు, నర్సింహారెడ్డి, వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, అమరలింగం పాల్గొన్నారు.

నల్లగొండ రూరల్ :దండంపల్లిలో బీఆర్ఎస్ నాయకులు నమూనా బ్యాలెట్ చూపుతూ, కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని, కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండలాధ్యక్షుడు దేప వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు హామీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. కార్యక్రమంలో నాయకులు గాదె రాంరెడ్డి, తుమ్మల లింగస్వామి, బీరం గోపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అల్లి వెంకన్న, బొడ్డుపల్లి శ్రవణ్, చింత రామలింగయ్య, చింతపల్లి జానయ్య, వెంకన్న, పాల్గొన్నారు.

మిర్యాలగూడ : మండలంలోని యాద్గార్ పల్లి లో ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని కోరుతూ రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలను కలిసి ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరోసారి కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటు వేస్తే మోసాపోక తప్పదన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పాదూరి సంజీవరెడ్డి, వార్డు సభ్యులు, పాల్గొన్నారు.

మాడ్గులపల్లిలో..

మాడ్గులపల్లి : బీఆర్ఎస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థికంచర్ల కృష్ణారెడ్డి గెలుపు కోసం బీఆర్ఎస్ నాయకులు మండలంలోని కుక్కడం గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అలుగుబెల్లి గోవిందరెడ్డి, నాయకులు నకిరేకంటి రాబర్ట్, నూకపంగ రామస్వామి జానయ్య, వెంకన్న, నగేశ్, సుమంత్ పాల్గొన్నారు.

వేములపల్లిలో..

వేములపల్లి : మండలంలోని మొల్కపట్నంలో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి కేసీఆర్ కనుక ఇవ్వాలన్నారు. అబద్ధాల కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవరకొండలో..

దేవరకొండరూరల్ : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపు కోరుతూ మండలంలోని కొమ్మేపల్లి గ్రామంలో బుధవారం ఆ పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాశ్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బాలనారి, బి.సైదులు, వి.వెంకటయ్య, దేవేందర్, సాలయ్య, నరేశ్, జహంగీర్ పాల్గొన్నారు.

పీఏపల్లిలో..

పెద్దఅడిశర్లపల్లి :మండలంలోని అంగడిపేట గ్రామంలో బీఆర్ఎస్ శ్రేణులు బుధవారం ఇంటింటికీ ప్రచారంనిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు వల్లపురెడ్డి, నాయకులు ముత్యం రావు, బొడ్డుపల్లి మహేందర్,పేర్ల రవి, మాదారు శంకర్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

హెల్త్‌క్యాంపును సందర్శించిన అర్ఎం శ్రీదేవి

ఆర్టీసీలో గ్రాండ్‌హెల్త్ చాలెంజ్‌ను పరిశీలన

మిర్యాలగూడటౌన్, మే 8 : ఉద్యోగుల ఆరోగ్యమే సంస్థ మహాభాగ్యంగా భావించి రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ డిపోల్లో రెండోవిడుత గ్రాండ్ హెల్ చాలెంజ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని నల్లగొండ రీజినల్ మేనేజర్ శ్రీదేవి తెలిపారు. మిర్యాలగూడ డిపోలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని డిప్యూటీ ఆర్ఎంలు మాధవి, శివతో కలిసి బుధవారం ఆమె సందర్శించి మాట్లాడారు. ప్రతి ఉద్యోగి హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరం ద్వారా ఏఉద్యోగికైనా ఆరోగ్య సమస్య ఉన్న నిపుణులైన డాక్టర్లకు రిఫర్ చేసి శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో డీఎం పాల్, సీఐ భారతీబాయి, ఎంఎఫ్ యాదగిరి, ఉద్యోగులు పాల్గొన్నారు.

కుట్టుమిషన్ల సర్టిఫికెట్ల పంపిణీపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు

చండూరు, మే 8 : ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికీ అధికార పార్టీ నాయకులు మహిళలను ప్రలోభానికి గురి చేసేందుకు మదర్ ఎడ్యుకేషనల్, రూరల్ డెవెలప్‌మెంట్ సొసైటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ల శిక్షణ శిబిరం పేరుతో సర్టిఫికెట్లు అందజేయడంతో పాటు కుట్టు మిషన్లు కూడా అందజేస్తామని హామీ ఇవ్వడంపై బీఆర్ఎస్ నాయకులు బుధవారం భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌పై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సర్టిఫికెట్ల పంపిణీలో ఎన్నికల్లో పోటీ చేసే పాల్గొన్నాడని, ఆయన అభ్యర్థి అభ్యర్థిత్వాన్ని రద్దు చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. మహిళలను ప్రలోభ పెట్టడానికి ఈ కార్యక్రమం చేపట్టినట్లు వారు వివరించారు.

అక్రమంగా చెరువు తొవ్వుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

మిర్యాలగూడ, మే 8: చెరువు మట్టిని అక్రమంగా తరలిస్తూ మత్స్యకారుల జీవనోపాధిని దెబ్బతీస్తున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని అడవిదేవులపల్లి మత్స్య పారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయంలో బుధవారం వినతిపత్రం అందజేశారు. అడవిదేవులపల్లిలో భాస్కర్‌రావు చెరువులో దళారులు జేసీబీలతో అక్రమంగా మట్టిని తవ్వి రవాణా చేస్తూ లక్షలాది రూపాయలను సొమ్ము చేసుకుంటూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు చెన్నబోయిన సైదయ్య, ఉపాధ్యక్షుడు బిల్ల కంటి ఆంజనేయులు, డైరెక్టర్ మర్రి శ్రీను, సభ్యులు పాల్గొన్నారు.

నిరుద్యోగులను మోసం చేస్తున్న కాంగ్రెస్

- అధికారంలోకి వచ్చి ఐదు నెలలు అయినా ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు
- బీఆర్ఎస్ వేసిన నోటిఫికేషన్‌కు తాము ఉద్యోగాలు ఇచ్చినట్లు చెప్పుకోవడం సిగ్గుచేటు
- గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి పాలకూరి అశోక్ కుమార్

ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రం అందజేస్తున్న అశోక్ కుమార్

నల్లగొండ, మే 8: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఐదు నెలలు గడిచినా ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌కు నియామక పత్రాలు ఇచ్చి తామే ఉద్యోగాలు ఇచ్చామని చెప్పుకోవడం సిగ్గు చేటు అని నల్లగొండ– వరంగల్–ఖమ్మం గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి పాలకూరి అశోక్ కుమార్ తెలిపారు. నల్లగొండలో బుధవారం గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీగా నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో ఉచిత నాణ్యమైన విద్యను అందరికీ అందించడంతోపాటు జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని డిమాండ్‌తో తాను ఎమ్మెల్సీ బరిలో నిలుస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఉద్యోగాల నియామకాల విషయంలో పటిష్టంగా ముందుకు సాగాలని ఆయన సూచించారు. గ్రూప్–2 పోస్టులు 2000 నుంచి 3000 పెంచి నోటిఫికేషన్ ఇవ్వడంతో పాటు రాష్ట్రంలో గత ఎన్నికల్లో ఇచ్చిన హామీకి అనుగుణంగా 2 లక్షల ఉద్యోగాలను కల్పించాలన్నారు. గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదివిన విద్యార్థులు ఉద్యోగాలు లేక స్విగ్గీలు, జోమాటాల్లో చేయాల్సిన దుస్థితి తెలంగాణలో వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. గురుకుల ఉపాధ్యాయులకు బోధన పనులు కాకుండా బోధనేతర పనులు చెప్పి ఇబ్బందులకు గురి చేస్తున్నారని అది వెంటనే మానుకోని ఆస్థానంలో వార్డెన్‌లను నియమించాలని అన్నారు. జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగాలను భర్తీ చేయకపోతే త్వరలో 30 లక్షల మంది నిరుద్యోగులతో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

యాద్గార్‌పల్లిలో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

మాడ్గులపల్లి: కుక్కడంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వేములపల్లి మొల్కపట్నంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దేవరకొండ రూరల్: కొమ్మేపల్లిలో ప్రచారంలో పాల్గొన్న వైస్ఎంపీపీ సుభాశ్

దేవరకొండ రూరల్: అంగడిపేట లో గడగడపకు ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నల్లగొండ రూరల్: దండంపల్లిలో వృద్ధుడిని ఓటు అడుగుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దేప వెంకట్‌రెడ్డి

వరద కట్టను పునరుద్ధరించాలని రైతుల ఆందోళన

మర్రిగూడ,మే 8 : మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల తానేదార్‌పల్లిలో సర్వే నంబర్ 656లో ధ్వంసం చేసిన వరద కట్టను పునరుద్ధరించాలని రైతులు బుధవారం ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో దిగువకు వచ్చే వరదతో పంటలకు నష్టం వాటిల్లుతుందని వెల్లడించారు. రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులకు సమాచారం ఇచ్చినట్లు చెప్పారు. ఆందోళనలో రైతులు కడారి ఎర్రయ్య,